# నవతరం
నేటితరం కోసం...

హైదరాబాద్ | మంగళవారం, డిసెంబరు 30, 2025 | సంపుటి:11 | సంచిక : 251 | పేజీలు: 8 | వెల : రూ.5





32వేల కోట్ల విలువైన ప్రభుత్వ బాండ్లను వేలం వేయనున్న ఆర్బీఐ

# ఆరోగ్యం ఎలా ఉంది?

అసెంబ్లీ ప్రారంభానికి ముందే అరుదైన దృశ్యం

విపక్ష నేత కేసీఆర్ వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగిన సీఎం

సభలోకి రాగానే లేచి నిల్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

శాసనసభలో కొత్త సంప్రదాయానికి తెరలేపిన రేవంత్

ఏడు నిమిషాలకే సభ నుంచి వెళ్లిపోయిన కేసీఆర్

'ఎందుకు వెళ్లారో ఆయన్నే అడగండి' - మీడియాకు సీఎం స్పష్టం



హైదరాబాద్, డిసెంబరు 29 : తెలంగాణ శాసనసభలో సోమవారం అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా విపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. "ఆరోగ్యం ఎలా ఉంది? బాగున్నారా?" అంటూ యోగక్షేమాలు అడిగి కరచాలనం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉదయం 10:29 గంటలకు కేసీఆర్ సభలోకి ప్రవేశించగా, కేవలం నిమిషం వ్యవధిలోనే సీఎం రేవంత్‌రెడ్డి సభలోకి వచ్చారు. తన సీటు నుంచే నమస్కరించిన సీఎం, కేసీఆర్ స్పందించకపోవడంతో లేచి ఆయన కుర్చీ వద్దకు వెళ్లి మరీ పలకరించారు. అనంతరం తిరిగి తన స్థానానికి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్కతో పాటు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తదితరులు కూడా కేసీఆర్‌ను పలకరించారు. సీఎం సభలోకి రాగానే కేసీఆర్‌తో పాటు 17 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేచి నిల్చగా, కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి మాత్రం తమ సీట్లలోనే కూర్చుని ఉండడం గమనార్హం.

**సరికొత్త సంప్రదాయానికి నాంది**

రాష్ట్ర అవతరణ నుంచి ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా విపక్ష నేత వద్దకు స్వయంగా వెళ్లి పలకరించిన

(మిగతా 2వ పేజీలో)



## మీసాలు పెంచడం సులువు.. పాలన చేయడమే కష్టం: కేటీఆర్

పాలమూరుపై రంధ్రాన్వేషణ రాష్ట్రానికే నష్టం

కేసీఆర్ సభకు వస్తున్నారనే నీళ్ల చర్చకు హడావుడి

నిఘా వ్యవస్థపై సీఎం స్పష్టత ఇవ్వగలరా?

ఫిరాయింపులకు పాల్పడిన వారికి డోర్లు క్లోజ్: కేటీఆర్

హైదరాబాద్: గడ్డం పెంచినోళ్లంతా గబ్బర్ సింగ్ కాలేరని, మీసాలు పెంచడం సులభమే కానీ పాలన చేయడమే అసలైన సవాల్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఎద్దేవా చేశారు. గడ్డం, మీసాలపై చేసిన వ్యాఖ్యలు తనను ఉద్దేశించినవిగా భావించడం లేదని, బహుశా వారి పార్టీ పెద్దలకే వర్తిస్తాయేమోనని వ్యాఖ్యానించారు. శాసనసభలో ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను సీఎం అభివాదం చేయడంపై స్పందిస్తూ, తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్‌కు గౌరవం ఉండడం సహజమని, సభలో కలవడం సంస్కారమైతే సరిపోతుందని అన్నారు. రాజకీయ ప్రత్యర్థులు కూడా పరస్పరం గౌరవంగా వ్యవహరించే వాతావరణం అవసరమని వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై రంధ్రాన్వేషణ చేయడం వల్ల రాజకీయంగా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ ఉండదని, కానీ రాష్ట్రానికే నష్టం జరుగుతుందని కేటీఆర్ అన్నారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఉద్దేశంతోనే పనులు నిలిపేశారని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు ఒప్పుకున్నది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ డిమాండ్ చేస్తున్నవారే ఆయన వస్తున్నారని తెలిసి

(మిగతా 2వ పేజీలో)



## ఎదురుదాడికి సిద్ధం కండి

బీఆర్ఎస్ అబద్ధాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి

లెక్కలు-డాక్యుమెంట్లతో సమాధానం ఇవ్వాలి

ఎవరూ వెనక్కి తగ్గొద్దు: సీఎం రేవంత్

హైదరాబాద్: రాబోయే శాసనసభ సమావేశాల్లో అధికార పక్షం ఎట్టి పరిస్థితుల్లోనూ రక్షణాత్మకంగా వ్యవహరించవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా నదీ జలాల పంపిణీ, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టులపై వాస్తవాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళ్లాలని మంత్రులు, ప్రభుత్వ విప్‌లకు దిశానిర్దేశం చేశారు. ఈసారి అసెంబ్లీలో పూర్తిగా అటాక్ మోడ్‌లోకి రావాలని సూచించారు. సోమవారం అసెంబ్లీ తొలి రోజు వాయిదా అనంతరం సీఎం తన చాంబర్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో సుమారు 35 నిమిషాల పాటు సమావేశమయ్యారు. శాసనసభలో ప్రతిపక్షాన్ని ఎలా ఎదుర్కోవాలి, ఏ అంశాలపై ఎలా స్పందించాలన్న దానిపై స్పష్టమైన మార్గదర్శనం చేశారు. "పాలమూరు-రంగారెడ్డి, కృష్ణా జలాల అంశాలపై అసెంబ్లీకి రావాలని మనమే కేసీఆర్‌ను ఆహ్వానించాం. ఆయన వస్తే కథలు చెబుతారు. ఆ కథలే నిజమని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తారు. అలా

(మిగతా 2వ పేజీలో)


## 5 డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయి

రెండేళ్లయినా పీఆర్సీకి కదలిక లేదు

రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర మనోవేదనలో

ఓపీఎస్, సీపీఎస్‌పై స్పష్టత లేదు

జీరో అవర్‌లో ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండటం దారుణమని, దేశంలో ఎక్కడా లేని పరిస్థితి తెలంగాణలో నెలకొందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా పీఆర్సీ విడుదల చేయకపోవడం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. శీతాకాల శాసనసభ సమావేశాల్లో భాగంగా జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి రథచక్రాల్లాంటి వారని, వారు సంతృప్తిగా ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సజావుగా చేరుతాయని హరీశ్‌రావు అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలోని ఉద్యోగులంతా తీవ్రమైన మనోవేదనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఆలస్యమవడంతో ఇప్పటివరకు 39 మంది మనోవేదనతో మరణించారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో 17 వేల మంది

(మిగతా 2వ పేజీలో)

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్‌షా

అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా

బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం

అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ




## బీఆర్ఎస్ చేతకానితనంతోనే రాష్ట్రానికి నష్టం: మంత్రి ఉత్తమ్

45 టీఎంసీలే అన్నది వక్రీకరణే

కృష్ణా-గోదావరి జలాల విభజన చేసింది బీఆర్ఎస్‌నే

పనులు నెమ్మదిగా చేయాలని చెప్పిందెవరు?

90 టీఎంసీలు, 12 లక్షల ఎకరాలే మా లక్ష్యం



హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అబద్ధాల పునాదులపైనే రాజకీయం చేస్తోందని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ చేతకానితనంతోనే తెలంగాణకు తీరని నష్టం జరిగిందని, ఇప్పుడు ఆ వైఫల్యాలను దాచిపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టుకు కేవలం 45 టీఎంసీలే కోరిందంటూ హరీశ్‌రావు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. సోమవారం అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడుతూ ఉత్తమ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు చెబుతున్న మాటల్లో నిజం లేదని అన్నారు. వారి వాదనలు వింటుంటే అబద్ధాల ప్రచారానికి పేరుగాంచిన గోబెల్స్ కూడా ఆశ్చర్యపోయేవాడని ఎద్దేవా చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 90 టీఎంసీల నీటి కేటాయింపులతో, 12 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా ఎంత ఖర్చయినా సరే పూర్తి చేస్తామని

(మిగతా 2వ పేజీలో)

## సుప్రీంకోర్టు స్టేతో జైలులోనే సెంగార్

ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే

తదుపరి ఆదేశాల వరకు విడుదల వద్దు

ఎమ్మెల్యే ప్రజాసేవకుడు కాదా? అని ప్రశ్న

హైకోర్టు వ్యాఖ్యలపై ధర్మాసనం విస్మయం

నాలుగు వారాల్లో కౌంటర్‌కు నోటీసులు

న్యూఢిల్లీ: ఉన్నావ్ అత్యాచారం కేసులో దోషి, బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్ సెంగార్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అతడికి బెయిల్ మంజూరు చేస్తూ, జీవిత ఖైదు శిక్షను రద్దు చేసిన ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు సెంగార్‌ను జైలు నుంచి విడుదల చేయొద్దని స్పష్టంగా ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు ఎమ్మెల్యేను 'ప్రజాసేవకుడు'గా

(మిగతా 2వ పేజీలో)



## హైదరాబాద్ సహా పలు నగరాల్లో... నేడు 118 ఇండిగో విమానాలు రద్దు

::: విమానాల రద్దు అంశాన్ని వెబ్‌సైట్ ద్వారా తెలిపిన ఇండిగో



# సుప్రీంకోర్టు స్టేతో జైలులోనే సెంగార్



పరిగణించలేమని చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ఒక కానిస్టేబుల్ ప్రజాసేవకుడైతే, ప్రజల చేత ఎన్నికైన ఎమ్మెల్యేను ఎలా మినహాయిస్తారని ప్రశ్నించింది. ఇది చట్టసభ సభ్యులకు ప్రత్యేక రాయితీ ఇచ్చినట్లవుతుందని వ్యాఖ్యానించింది. ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సీబీఐతో పాటు బాధితురాలు కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చట్టపరమైన అంశాలను లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది అత్యంత పాశవికమైన నేరమని తెలిపారు. ఘటన సమయంలో బాధితురాలి వయసు 16 ఏళ్లలోపేనని, కేవలం ఏడేళ్ల జైలు శిక్ష అనుభవించాడనే కారణంతో బెయిల్ ఇవ్వడం సరికాదని వాదించారు. సెంగార్ బయటకు వస్తే సాక్షులను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని, బాధితురాలికి ప్రాణహాని కలగవచ్చని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అయితే సెంగార్ తరఫు న్యాయవాదులు, పోక్సో చట్టానికి ఐపీసీ నిర్వచనాలను వర్తింపజేయడం న్యాయం కాదని వాదించారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులపై విమర్శలు జరుగుతున్నాయని కూడా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం సుప్రీంకోర్టు ధర్మాసనం ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను నిలిపివేస్తూ, నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ వరకు అతడు జైలులోనే ఉండాల్సిందేనని స్పష్టం చేసింది.



## తిరుమల చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి... స్వాగతం పలికిన టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడు

**రేపు వైకుంఠ ఏకాదశి... తిరుమల విచ్చేసిన తెలంగాణ సీఎం**

**కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్న రేవంత్ రెడ్డి**

తిరుమల : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం తిరుమల క్షేత్రానికి చేరుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను చైర్మన్ శాలువాతో సత్కరించి, శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు. రేపు (మంగళవారం) ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శ్రీవారిని దర్శించుకోనున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్నారని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి రేపు సాయంత్రం హైదరాబాద్ తిరిగి వస్తారు. ఎల్లుండి నుంచి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారు.

## హైదరాబాద్ సహా పలు నగరాల్లో... నేడు 118 ఇండిగో విమానాలు రద్దు

హైదరాబాద్ : ప్రతికూల వాతావరణ పరిస్థితులు మరియు ఇతర సమస్యల కారణంగా ఈ రోజు 118 విమానాలను రద్దు చేసినట్లు దేశీయ విమానయాన సంస్థ ఇండిగో ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వీటిలో ఆరు విమాన సర్వీసులు నిర్వహణ కారణాలతో నిలిచిపోగా, మిగిలినవి వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రద్దు చేసినట్లు పేర్కొంది. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కొచ్చిన్, కోల్‌కతా, అమృత్‌సర్, చండీగఢ్, జైపూర్, డెహ్రాడూన్, ఇండోర్, పాట్నా, భోపాల్ నగరాల్లో విమాన సర్వీసులు రద్దు చేయబడినట్లు ఇండిగో వెబ్‌సైట్ ద్వారా తెలిపింది. ఢిల్లీ, ఉత్తర భారతదేశంలోని అనేక విమానాశ్రయాలలో పొగమంచు వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆ సంస్థ పేర్కొంది.

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్‌షా

భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు. ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

# వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన తిరుమల..

**రేపటి నుంచి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం**

**భారీగా పూల అలంకరణలతో మెరిసిపోతున్న తిరుమల క్షేత్రం**

**డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు టోకెన్లు ఉన్నవారికే అనుమతి**

**సామాన్య భక్తుల కోసమే 20 గంటల దర్శన సమయం కేటాయింపు**

**భక్తులకు ఇబ్బంది లేకుండా 3 వేల మంది పోలీసులతో పటిష్ట భద్రత**



తిరుమల: కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో అత్యంత విశిష్టమైన వైకుంఠ ఏకాదశి పర్వదినానికి తిరుమల క్షేత్రం సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. రేపు (డిసెంబర్ 30, మంగళవారం) నుంచి ప్రారంభం కానున్న ఈ ఉత్సవాల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భారీ ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాన్ని కల్పించనున్నారు. ఆలయాన్ని అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు టీటీడీ ఉద్యానవన విభాగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. సుమారు 50 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల పండ్లు, 4 లక్షల కట్ ఫ్లవర్స్‌తో ఆలయ ప్రాంగణాన్ని అద్భుతంగా అలంకరించారు. రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో తిరుమల కొండలు మెరిసిపోతున్నాయి. దర్శన ఏర్పాట్లపై టీటీడీ కీలక నిబంధనలను విధించింది. డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు కేవలం ముందుగా టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే దర్శనానికి అనుమతిస్తారు. ఎలాంటి టికెట్లు లేని భక్తులు జనవరి 2 నుంచి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవచ్చు. దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును, ప్రింటెడ్ టోకెన్లను వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. భక్తుల ప్రవేశం కోసం కృష్ణతేజ, ఏటీజీహెచ్, శిలాతోరణం పాయింట్ల వద్ద ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఏకాదశి రోజున దాదాపు 70,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు తెలిపారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం ఏకంగా 20 గంటల పాటు దర్శన సమయాన్ని కేటాయించామన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే వారికి శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పానీయాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. భద్రత పరంగా 3,000 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రేపు ఉదయం స్వర్ణ రథోత్సవం, మరుసటి రోజు చక్రస్నానం కార్యక్రమాలు వైభవంగా జరగనున్నాయి.

# 32వేల కోట్ల విలువైన ప్రభుత్వ బాండ్లను వేలం వేయనున్న ఆర్బీఐ

**రూ. 32,000 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీల విక్రయానికి ప్రకటన**

**జనవరి 2న ఆర్బీఐ ఆధ్వర్యంలో జరగనున్న వేలం**

**అవసరమైతే మరో రూ. 2,000 కోట్లు అదనంగా సమీకరించే అవకాశం**

**చిన్న ఇన్వెస్టర్ల కోసం 5 శాతం కోటా కేటాయింపు**

**ప్రభుత్వ ఖర్చుల కోసం నిధులు సేకరించడమే లక్ష్యం**

దేశీయ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా రూ. 32,000 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను విక్రయించనున్నట్లు సోమవారం ప్రకటించింది. 6.48 శాతం ప్రభుత్వ సెక్యూరిటీ 2035 రీ-ఇష్యూ కింద ఈ అమ్మకాలు జరపనున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ముంబై కార్యాలయం ఆధ్వర్యంలో జనవరి 2న ఈ వేలం జరగనుంది. మల్టిపుల్ ప్రైస్ విధానంలో ఈ వేలాన్ని నిర్వహిస్తారు. ఈ సెక్యూరిటీపై మరో రూ. 2,000 కోట్ల వరకు అదనపు సబ్‌స్క్రిప్షన్‌ను నిలుపుకునే వెసులుబాటు ప్రభుత్వానికి ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ వేలంలో పాల్గొనేవారు ఆర్బీఐ కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈ-కుబేర్) ప్లాట్‌ఫామ్ ద్వారా ఎలక్ట్రానిక్ రూపంలో బిడ్లను దాఖలు చేయాలి. నాన్-కాంపిటీటివ్ బిడ్లను ఉదయం 10:30 నుంచి 11:00 గంటల మధ్య, కాంపిటీటివ్ బిడ్లను ఉదయం 10:30 నుంచి 11:30 గంటల మధ్య సమర్పించాల్సి ఉంటుంది. అర్హులైన వ్యక్తులు, సంస్థల కోసం మొత్తం నోటిఫైడ్ మొత్తంలో 5 శాతం నాన్-కాంపిటీటివ్ బిడ్డింగ్ కింద కేటాయించారు. సాధారణంగా ప్రభుత్వాలు తమ బడ్జెట్ లోటును భర్తీ చేసుకోవడానికి, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల వంటి ప్రజా ఖర్చులకు నిధులు సమీకరించడానికే ఇలా బాండ్లను విక్రయిస్తాయి. వేలం ఫలితాలను జనవరి 2న ప్రకటిస్తారు. విజయవంతమైన బిడ్డర్లు జనవరి 5న చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ హామీ ఉండటంతో ఈ బాండ్లను సురక్షితమైన, తక్కువ రిస్క్ ఉన్న పెట్టుబడులుగా పరిగణిస్తారు.




# ఆరోగ్యం ఎలా ఉంది?

దాఖలాలు లేవు. సభా సంప్రదాయాలను పక్కనపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న ఈ చర్య శాసనసభలో కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలికిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ విపక్ష నేతలతో ఇలాంటి ఆత్మీయత కనిపించలేదన్న విషయాన్ని కూడా రాజకీయ పరిశీలకులు గుర్తుచేస్తున్నారు.

**కేసీఆర్ 7 నిమిషాలే సభలో**

శాసనసభకు వస్తారా? రారా? అన్న చర్చలకు తెరదించుతూ కేసీఆర్ సోమవారం సభకు హాజరయ్యారు. అయితే, ఆయన కేవలం ఏడు నిమిషాలే సభలో ఉండి బయటకు వెళ్లిపోయారు. స్పీకర్ సంతాప తీర్మానంపై మాట్లాడుతున్న సమయంలోనే 10:36 గంటలకు సభను వీడారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కొద్దిసేపటి తర్వాత 10:40 గంటలకు సభ నుంచి వెళ్లారు.

**"ఎందుకు వెళ్లిపోయారో కేసీఆర్‌నే అడగండి"**

కేసీఆర్ సభ నుంచి త్వరగా వెళ్లిపోవడంపై ప్రశ్నించగా, "అది ఆయన్నే అడగాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇద్దరూ ఏం మాట్లాడుకున్నారన్న ప్రశ్నకు "అది మీకు ఎలా చెబుతాం?" అంటూ నవ్వుతూ సమాధానమిచ్చారు. తాము ప్రతి సభ్యుడినీ గౌరవిస్తామని, అదే రాజకీయ సంప్రదాయమని సీఎం పేర్కొన్నారు. అలాగే పార్లమెంటు తరహాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కలిపి అసెంబ్లీ లాబీలో సెంట్రల్ హాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రజాప్రతినిధులందరికీ ప్రవేశం ఉంటుందని వెల్లడించారు.

# ఎదురుదాడికి సిద్ధం కండి

జరగనివ్వకూడదు. బీఆర్ఎస్ అబద్ధాలను వాస్తవాలు, లెక్కలతో తిప్పికొట్టాలి" అని సీఎం సూచించినట్టు సమాచారం. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను ఎలా నిర్లక్ష్యం చేసిందో అసెంబ్లీలోనూ, ప్రజల్లోనూ స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్లలో 7.1 టీఎంసీలే సరిపోతాయని బీఆర్ఎస్ ఎలా పేర్కొందో ప్రశ్నించాలని, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, బీమా వంటి ప్రాజెక్టులను పూర్తిచేయకుండా పాలమూరుపై కక్షపూరితంగా వ్యవహరించిన తీరును ఎండగట్టాలని సూచించారు. ప్రతిపక్షాలు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ పేరుతో సానుభూతి సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నాయని, "మాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు" అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ డిమాండ్లు చేస్తున్నాయని సీఎం వ్యాఖ్యానించినట్టు తెలిసింది. ఈ వ్యూహాన్ని ముందే అర్థం చేసుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతి మంత్రి, ఎమ్మెల్యే తన శాఖకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయి నోట్స్‌తో సిద్ధంగా ఉండాలని, అడిగే ప్రతి ప్రశ్నకూ అధికారికంగా, గణాంకాలతో సమాధానం ఇవ్వాలని సూచించారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని, 2వ తేదీ నుంచి జరిగే సమావేశాలకు ఎవరూ గైర్హాజరు కాకుండా విప్‌లు సమన్వయం చేయాలని ఆదేశించారు. కృష్ణా జలాలపై చర్చ జరగనున్న నేపథ్యంలో నది పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సిద్ధం కావాలని సీఎం స్పష్టం చేశారు.

## మీసాలు పెంచడం సులువు.. పాలన చేయడమే కష్టం: కేటీఆర్

నీళ్లపై చర్చకు సిద్ధమవుతున్నారని ఎద్దేవా చేశారు. నదులు, బేసిన్లపై అవగాహన లేని వారు చర్చలు కోరడం హాస్యాస్పదమన్నారు. మేడిగడ్డ బరాజ్ ఘటనపై ఇంజనీర్లు ఫిర్యాదు చేసినా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నిఘా వ్యవస్థ విషయంలోనూ సీఎం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ జరగడం లేదని చెప్పగలరా అని ప్రశ్నిస్తూ, సిట్‌లు, విచారణలతో ఇప్పటివరకు ఒక్క ఆరోపణైనా నిరూపితమైందా అని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ ప్రయత్నాలన్నీ జరుగుతున్నాయని విమర్శించారు. పార్టీ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలకు తిరిగి అవకాశం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు సత్తా చాటారని, అందుకే కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికలకు భయపడుతోందని వ్యాఖ్యానించారు.

## 5 డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయి

ఉద్యోగులు రిటైర్ అయినప్పుడు అందరికీ సమయానికి నిధులు విడుదల చేశామని గుర్తు చేశారు. అక్టోబర్ 2024లో రిటైరైన సిద్దిపేటకు చెందిన జేడీ వెటర్నరీ డాక్టర్ జగత్‌కుమార్‌రెడ్డికి ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా అందలేదని చెప్పారు. ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడిచినా ఎలాంటి పురోగతి చూపలేదని విమర్శించారు. సీపీఎస్ కింద ప్రభుత్వం చెల్లించాల్సిన కంట్రిబ్యూషన్లను దారి మళ్లించడం వల్ల దాదాపు రెండు లక్షల మంది ఉద్యోగుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. పోలీసు శాఖలో ఐదు సరెండర్ లీవులు పెండింగ్‌లో ఉన్నాయని, టీఏ, డీఏలు, స్టేషన్ అలవెన్సులు సకాలంలో అందడం లేదని పేర్కొన్నారు. జీరో అవర్‌లో సభ్యులు అడిగే ప్రశ్నలకు రాతపూర్వక సమాధానాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యోగులు, పింఛన్‌దారులకు న్యాయం చేయాలని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను కోరారు. అయితే దీనిపై స్పందించిన శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, హరీశ్‌రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు జీతాలు కూడా నెలలో 20వ తేదీ దాటాక ఇచ్చే పరిస్థితి ఉండేదని అన్నారు. జీపీఎఫ్, రిటైర్డ్ బెనిఫిట్స్‌కు సంబంధించి సమగ్ర విధానం రూపొందించి అందరికీ మేలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

## బీఆర్ఎస్ చేతకానితనంతోనే రాష్ట్రానికి నష్టం: మంత్రి ఉత్తమ్

స్పష్టం చేశారు. వాస్తవానికి 90 టీఎంసీలలో 45 టీఎంసీలు కృష్ణా నుంచి, మరో 45 టీఎంసీలు గోదావరి నుంచి తీసుకోవాలన్న నిర్ణయాన్ని 2022 ఆగస్టు 18న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవో ద్వారా తీసుకుందని గుర్తు చేశారు. అయితే గోదావరి జలాలకు సంబంధించిన అంశం ట్రిబ్యునల్ పరిధిలో ఉండటంతో, కేంద్ర జల సంఘం తుది కేటాయింపులపై అభ్యంతరం వ్యక్తం చేసిందని వివరించారు. ఈ నేపథ్యంలో మొదటి దశలో ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేని 45 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించాలని మాత్రమే తాము కోరామని, మొత్తం కేటాయింపులను తగ్గించాలని ఎక్కడా అడగలేదని ఉత్తమ్ స్పష్టం చేశారు. నీటి కేటాయింపులు తగ్గించే కాగితంపై మంత్రిగా తానెందుకు సంతకం చేస్తానని ప్రశ్నించారు. కానీ, హరీశ్‌రావు మాత్రం తమ లేఖలో తనకు అనుకూలంగా ఉన్న వాక్యాలను మాత్రమే చదివి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టును తాగునీటి అవసరాల కోసమే కడుతున్నామని చెప్పి సుప్రీంకోర్టుకు 7.15 టీఎంసీలే సరిపోతాయని వివరించినది ఎవరో బీఆర్ఎస్‌నే సమాధానం చెప్పాలన్నారు. ప్రాజెక్టు సోర్సును జూరాల నుంచి శ్రీశైలంకు మార్చి అంతర్రాష్ట్ర వివాదాల్లోకి నెట్టింది ఎవరో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరానికి సామర్థ్యం పెంచి, పాలమూరుకు తగ్గించిన నిర్ణయాలు కూడా బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని గుర్తు చేశారు. గత రెండేళ్లలో తట్టెడు మట్టి కూడా తీయలేదన్న ఆరోపణలను ఉత్తమ్ ఖండించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.7 వేల కోట్ల వ్యయంతో 67 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు, 7 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేశామని తెలిపారు. 9 కిలోమీటర్ల మేర కాల్వల తవ్వకాలు పూర్తయ్యాయని, నార్లాపూర్%-%ఏదులకు నీటి సోర్సును కూడా తామే గుర్తించామని స్పష్టం చేశారు.

# కోట్లాది రుపాయలున్నా ఒక్కొక్కటి కనుమరుగవుతున్న సంస్కృత కళాశాలలు

**పట్టించుకోని ఉన్నత విద్యా శాఖ..**

**తెలుగు బాషా పండితులు, జర్నలిస్ట్ నిమ్మరాజు.**




గుంటూరు, డిసెంబర్ 29: రాష్ట్రంలో సుదీర్ఘ చరిత్ర కలిగి ఎందరెందరో మహా పండితులను అందించిన సంస్కృత కళాశాలలు ప్రస్తుతం ఎవడికి పుట్టిన బిడ్డరా వెక్కెక్కి ఏడుస్తున్న చందంగా మారుతున్నాయని తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న కళాశాల విద్యార్థి సంఘ పూర్వ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. 1978 వరకు బాషా ప్రవీణ (తెలుగు), విద్యా ప్రవీణ (సంస్కృతం) కోర్సులుండగా ఆ తర్వాత నుంచి బి ఎ ఓ ఎల్ తెలుగు సంస్కృత కోర్సులు తొలి రెండేళ్ల లో ఇంగ్లీషు. సోషల్, ఆపై సోషల్ స్థానం లో ఏ ఐ టెక్నాలజీ కోర్సు చేర్చటం జరిగింది. తొలిగా 1886 లో నెల్లూరు లో వేద - సంస్కృత కళాశాలను అనీ బిసెంట్ ప్రారంభించగా ...ప్రస్తుతం వందల కోట్లు ఆస్తులున్నా అధ్యాపకుల కొరతతో 2019 లో మూత పడింది. తొలుత ఉమ్మడి రాష్ట్రంలో 60 కళాశాలలు ఉంటే ఏపీ లో 50 కళాశాలలు నడిచేవి. అలాంటిది ప్రస్తుతం కేవలం మూడే మూడు తిమ్మసముద్రం, కోవూరు జిల్లెళ్ళమూడి కళాశాలలు నిన్నా మొన్నటి వరకు ఎయిడెడ్ గా పనిచేస్తూ వచ్చాయి, ప్రస్తుతం రాష్ట్రం లో ఒక్క పెర్మనెంట్ లెక్చరర్ కూడా లేరు, కొత్త నియామకాలు లేవు, విజయనగరం లో ప్రభుత్వం, తిరుపతి లో టీ టీ డి నడుపుతున్నది. 287 ఎకరాల మాగాణి భూములు కల్గిన ట్రస్ట్ తొలి నుంచి దేవాదాయ శాఖ ఆధ్వర్యలో నడుస్తూ వస్తున్న శ్రీ గోరంట్ల వెంకన్న కళాశాల ఈసురోమంటున్నది. రెండేళ్లుగా తెలుగు కోర్సు లేదు 80 మంది ఆడపిల్లలు ఉంటే సరైన హాస్టల్ వసతి లేరు. దీంతో పిల్లలు చేరుతున్నారు అర్ధాంతరంగా వెళ్లిపోతున్నారు. కేవలం సౌకర్యాల లేమి, దీనికి తోడు అధ్యాపకుల కొరత...ప్రస్తుతం ఐదుగురు కాంట్రాక్ట్ లెక్చరర్స్ మాత్రమే ఉన్నారు. మరో నలుగురు పార్ట్ టైమ్ వారిని నియమించడానికి ఈ ఓ మేన మేషాలు లెక్కిస్తున్నారు. పిల్లల్లకు భోజన ఖర్చులు కంటే అధికారులు, సిబ్బంది జీత భత్య వారి ఖర్చులే అధికమంటున్నారు. ఆలయాల జీర్ణోద్ధరణ కై ఒక్కో నియోజకవర్గానికి కనీసం రూ పది కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఈ కళాశాలను ఎందుకు పట్టించుకోవటం లేదు. కేవలం ఏడు ఎకరాల భూమి కలిగిన జిల్లెళ్ళమూడి సంస్కృత కళాశాల రెండు కోర్సుల లో జాతీయ స్థాయిలో 6 నాక్ అక్రెడిటేషన్ ఇతర గుర్తింపులు పొందాయి. కనీస సౌకర్యాలకు కొరత లేదు. గుంటూరు శారదా నికేతన్ కళాశాల ఇటీవలే దేవాదాయ శాఖ పరిధి నుంచి ప్రభుత్వ పరిధిలోకి వెళ్లింది. తెలుగు కోర్సు ఒక్కటే ఉంది. సంస్కృత కళాశాలలంటే మహా పండితులు ఏలూరుపాటి అనంత రామయ్య, చెరువు సత్యనారాయణ శాస్త్రి. శ్రీ కృష్ణ భగవాన్, బేతవోలు రామబ్రహ్మం, మైలవరపు శ్రీనివాసరావు, తాడేపల్లి పతంజలి, వొలుకుల శివశంకర్, రాంపిళ్ళ సోమయాజులు, శ్రీమతి నందమూరి లక్ష్మీ పార్వతి, కత్తి పద్మారావు, తాళ్లూరి ఆంజనేయులు, ఆర్ రామకోటేశ్వర శర్మ ఇలా ఎందరెందరో గుర్తుకువచ్చేవారు. అలాగే అష్టావధానాలు, శతావాదానులుగా మరెందరో ఉన్నతికెక్కారని ఏది ఏమైన ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ మూడు సంస్కృత కళాశాలల అభివృద్ధి కి తోడ్పడాలని నిమ్మరాజు కోరారు.

# అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిన మాజీ సీఎం కేసీఆర్!

**అసెంబ్లీలో 3 నిమిషాలు కూడా ఉండలేకపోయిన కెసిఆర్!**



హైదరాబాద్, డిసెంబర్ 29, నవతరం: తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమ య్యాయి చాలా కాలం తర్వాత అసెంబ్లీ సమావేశాలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ కేసీఆర్, సభకు అలా వచ్చి ఇలా వెళ్లిపోయారు. అసెంబ్లీ అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేసి సభలో జాతీయగీతం ఆలాపన అయిపోగానే బయటకు వెళ్లిపోయారు.సభలో ఆయన మూడు అంటే మూడే నిమిషాలు ఉన్నారు కనీసం దివంగత సభ్యుల సంతాప తీర్మానం కూడా వినలేదు.. చాలా కాలం తర్వాత ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు,అసెంబ్లీకి హాజరుకావడం, మూడు నిమిషాలు కూడా అసెంబ్లీలో ఉండకపోవడం విశేషం. సభ ప్రారంభమైన వెంటనే దివంగత మాజీ ఎమ్మెల్యే లు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా అసెంబ్లీ హాల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రతిపక్ష నేత కేసీఆర్ కూర్చున్న సీటు వద్దకు వెళ్లి షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆయన్ను పలకరించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సైతం కేసీఆర్ వద్దకు వెళ్లి పలకరించారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ అటండెన్స్ రిజిస్టర్‌లో సంతకం పెట్టి సభ నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం సభలో జీరో అవర్ నడుస్తుండగా.. ఆ తర్వాత ప్రభుత్వం పలు కీలక బిల్లులు, ఆర్డినెన్సులను ప్రవేశపెట్టి వాటికి చట్టబద్ధత కల్పించనుంది. ముఖ్యంగా హైదరాబాద్ నగర ముఖచిత్రాన్ని మార్చే విధంగా జీహెచ్ఎంసీ పరిధి లోని ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలను విలీనం చేసే బిల్లును ప్రవేశపెట్టనున్నారు. దీనివల్ల జీహెచ్ఎంసీ పరిధి విస్తరించడమే కాకుండా వార్డుల సంఖ్యను కూడా 150 నుంచి 300కి పెంచ నున్నారు. అంతేకాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను తొలగించే చారిత్రాత్మక నిర్ణయానికి ఈ సభలో ఆమోదం లభించ నుంది. తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతు బద్ధీకరణ, పంచాయతీరాజ్ చట్ట సవరణ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం చర్చించనుంది. ఈ సభలో ప్రధానంగా కృష్ణా, గోదావరి నదీ జలాలపై వాడీవేడి చర్చ జరిగే అవకాశం కనిపిస్తోం ది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ వ్యవహారం ప్రస్తుతం అధికార, ప్రతిపక్షాల మధ్య చిచ్చు పెట్టింది. ఈ పథకానికి కేవలం 45 టీఎంసీల కేటాయింపులు మాత్రమే కోరడం తెలంగాణకు నష్టమని భారాస ఆరోపిస్తుండగా.. తాము మొత్తం 90 టీఎంసీల కోటా కోసం ప్రయత్నిస్తూనే, తక్షణ అనుమతుల కోసం 45 టీఎంసీల ప్రతిపాదన పెట్టామని ప్రభుత్వం కౌంటర్ ఇస్తోంది.కేంద్రం ఈ డీపీఆర్‌ను వెనక్కి పంపడంపై ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో సభలో కీలక వాదనలు వినిపించనున్నాయి. తొలిరోజు సమావేశాల అనంతరం.. ఉభయ సభలు వచ్చే నెల 2వ తేదీకి వాయిదా పడే అవకాశం ఉంది. ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి, 31న ఏడాది ఆఖరు, జనవరి 1న నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మూడు రోజుల పాటు సభకు విరామం ప్రకటించనున్నారు. కాసేపట్లో జరిగే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో సభను ఎన్ని రోజుల పాటు నిర్వహించా లనే దానిపై స్పష్టత రానుంది.

# శ్రీ భం సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పోలయ్యకవి కూకట్లపల్లికి ఘన సన్మానం

హైదరాబాద్ : బాగ్ లింగంపల్లి పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం (తేది 28.12.2025 ) శ్రీ మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ గౌరవాధ్యక్షులు పూర్వ మైన్స్ డైరెక్టర్ డా.వి.డి రాజగోపాల్ అధ్యక్షతన కళారత్న డా.బిక్కికృష్ణ వ్రాసిన "సాయి తత్వం - లీలా రహస్యం" పుస్తకావిష్కరణ ముఖ్యఅతిథిగా హాజరైన పూర్వ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ యం.నరసింహప్ప చేతుల మీదుగా ఘనంగా జరిగింది. డాక్టర్ రాధా కుసుమ పద్మశ్రీలత సంక్షిప్త సుందరంగా పుస్తకాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా డా.రాధా కుసుమ సమన్వయకర్తగా నిర్వహించిన కవి సమ్మేళనంలో హైదరాబాద్ అత్తాపూర్ నివాసి ప్రముఖ కవి రచయిత పోలయ్య కూకట్లపల్లి పాల్గొని " "కళారత్న డా. బిక్కికృష్ణ అంటే" శీర్షికన...

"సభాసామ్రాట్ కళారత్న
డా. బిక్కికృష్ణ గారంటే..?
ఒక సాహితీ శిఖరం...
సాహిత్య రత్నాభరణం...
సాయిభక్తి స్ఫూర్తి మంత్రం...
మాటల మాంత్రికుడు...
ఆలోచనల తాంత్రికుడు...
భావాల మాయాజాలుడు...
వారు...
శ్రామిక కార్మిక
కర్షక వర్గ పక్షపాతి...
సాహిత్య గగనంలో



పగలు వెలిగే కవిసూర్యుడు...
రాత్రి మెరిసే ఓ అక్షర నక్షత్రం...
కమ్మని కవితల పందిరినల్లుతారు...
పదాల పరిమళాన్ని వెదజల్లుతారు...
బిక్కీకృష్ణ గారంటే..?
నాలుగు దిక్కుల్లో
ఉదయించే కవి సూర్యుడు
వీరి కవిత్వం ఉప్పొంగే తరంగం
ఊహకందని గంభీరమైన భావాలు
వారి శైలి సుందరం...ప్రతీకలు
అపురూపం అద్వితీయం అమోఘం...
బిక్కీగారి కవితలన్నీ అగాధమౌ
జలనిధిలో దాగి మెరిసే ఆణిముత్యాలే...
కవిత్వమే తన ఊపిరిగా కవులను
గుర్తించి ప్రోత్సహించడం...సన్మానించడం
భుజం తట్టడం..ముందుకు నెట్టడం...
బిక్కీకృష్ణగారి ఇష్టదైవమైన శ్రీసాయి
భక్తిభావనకు ప్రేమతత్వానికి ప్రతిరూపం
త్యాగగుణానికి నిలువెత్తు నిదర్శనం



అదే వారి జీవిత అంతిమ లక్ష్యం

వారి కలం నుండి జాలువారిన
చరమగీతం మార్మిక నది కవిత్వం డిక్షన్
ప్రతి గ్రంథం ఒక పెద్ద బాలశిక్ష...
కవులకు ఒక కల్పవృక్షం...
పరిమళించే ఓ పూలవనం...
విద్యార్థులకు ఓ జీవన పాఠశాల...

వారు ప్రవహించే ఓ సజీవ నది...
వారు బృహత్ గ్రంథాల సృష్టి కర్త...
వారి కవిత్వం ఓ గంగా ప్రవాహం...
వారు ఈతరం కవులకు దొరికిన ఒక వరం


ఆ కళా తపస్వికి...
ఆ అభినవ రాయలుకు...
ఆ సాహితీ బ్రహ్మకిదే నా అక్షర హారతి"...

అంటూ కమ్మని కవితను గానం చేసి గురుదేవులు శ్రీ బిక్కికృష్ణ గారి ప్రశంసలు ప్రముఖుల ఆశిస్సులు అందుకున్నారు

తదనంతరం డా. యం.నరసింహప్ప డా. వి.డి రాజగోపాల్ డా. బిక్కి కృష్ణ పోలయ్య కవి కూకట్లపల్లిని ఘనంగా సన్మానించారు. ఈ సభకు ఆత్మీయ అతిథులుగా మారెళ్ళ రాజరాజేశ్వరి వనపర్తి ధనలక్ష్మి లక్కరాజు తదితరులు హాజరై ప్రసంగించారు.
సాహితీ మూర్తులు ముగ్గురు ఈ సభలో కవితా గానం చేసిన కవులను కవయిత్రులను సాదరంగా సన్మానించారు

## కొత్త జీవోతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదు

**::: తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి**



హైదరాబాద్, నవతరం: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టులను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు యోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వపు అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు. ఈ నేపథ్యంలోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ ఇవి వర్తిస్తాయని ఆయన స్పష్టం చేసారు. ఈ విషయాలపై అవసరమైతే వివరణ కొరవచ్చని ఆయన సూచించారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యల పట్ల ముఖ్యమంత్రితో, సమాచార శాఖ మంత్రితో ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశాలు ఎలాగూ ఉంటాయన్నారు. ఇందుకు విరుద్ధంగా ఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల, వారి సమస్యల పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వాన ఉన్న ప్రజా ప్రభుత్వం సానుకూల పరిష్కారానికి వెళ్తుంది తప్పా, గత ప్రభుత్వం మాదిరిగా వివక్షత చూపే అవకాశమే లేదని ఆయన తెలిపారు. నూతన జిఓపై పనిగట్టుకొని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని విశ్వసించరాదని వర్కింగ్ జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.


జై శ్రీరామ్‌నగర్‌లో కుక్కకాటు కలకలం

ఫిర్యాదులు చేసిన పట్టించుకొని జీహెచ్‌ఎంసి అధికారులు

సూరారంలో శునకాల స్వైర విహారం

ఐదేళ్ల బాలుడిని గాయపరిచిన వీధి కుక్కలు

గాయపడిన బాలుడిని ఆస్పత్రికి తరలింపు

వీధి కుక్కల సమస్యను పట్టించుకొని సిబ్బంది

అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆందోళన

[illegible]

ఐదేళ్ల బాలుడిని గాయపరిచిన వీధి కుక్కలు

[illegible]

అధికారుల నిర్లక్ష్యంతోనే కుక్కల దాడులు

[illegible]

## వీధి కుక్కలపై చర్యలేవి?

సూరారం కాలనీ, నవతరం: కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ సూరారం పరిధిలోని జై శ్రీరామ్ నగర్ లో జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత స్థానిక డిప్యూటీ కమిషనర్ వహించాల్సిందిగా కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఘటన జరగకముందే కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని కాలనీ ప్రజలు ఫిర్యాదులు చేసిన కూడా స్పందించని అధికారులను బాధ్యత చేస్తూ చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ఇక్కడి అధికారులకు శాలరీలు తప్ప బాధ్యతల పైన దృష్టి ఉండదని దుమ్మెత్తి పోస్తున్నారు బాధిత ప్రజలు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వీధి కుక్కలపై చర్యలు తీసుకోవాలని గతంలో ఎన్నోసార్లు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ఆర్డర్లు పాస్ చేసిన కూడా హైకోర్టు ఆదేశాలను బేకాతరు చేస్తూ ఇక్కడి అధికారులు తమ మొద్దు నిద్రను చాటుకుంటున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు కల్పించుకొని చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డు ఒక శాపంలా వెంటాడుతుంది



ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం,రాజా తీవ్రంగా మండిపడ్డారు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఎం ఆర్ ఆర్ న్యూస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ ఐజేఏ అధ్యక్షులు యం, రాజా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రతిసారి జర్నలిస్టు సోదరులకు అన్యాయం జరుగుతూనే ఉందని వాపోయారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిన్న మధ్య వార మాస, పత్రికలంటూ వివక్ష చూపుతూనే ఉన్నారు, కేబుల్ యూట్యూబ్ చానల్స్ అంటూ వివక్ష చూపటం పరిపాటగా మారింది, కేవలం సాటిలైట్ చానల్స్ మాత్రమే మీ వార్తను ప్రసారం చేస్తున్నాయా అని ప్రశ్నించారు.?? ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమే ఐ%డ%పిఆర్ లో ఉన్న కొంతమంది అవగాహన లోపమే అని చెప్పుకోవచ్చు, ఎవరో చేసిన తప్పులకు మేము బాధ్యులం కాదు అని ఏపీఐజేఏ అధ్యక్షులు యం, రాజా తీవ్రంగా ఖండించారు,

## టియూడబ్ల్యూజే హెచ్ -143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా కోలా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక వెంకట్





మేడ్చల్ /కుత్బుల్లాపూర్, నవతరం: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ , టీజేఎఫ్ (హెచ్ -143) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శు లుగా కోలా వెంకటేశ్వర్లు (మేడ్చల్ జిల్లా సాక్షి రిపోర్టర్), కొలెపాక వెంకట్ (కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నమస్తే తెలంగాణ ఇన్చార్జి) లు ఎంపిక అయ్యారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్ అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ అధ్యక్ష, కార్యదర్శులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన వెంకటేశ్వర్లు, వెంకట్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అల్లం నారాయణ, ఆస్కానీ మారుతి సాగర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రధానంగా జర్నలిస్టులను విడగొట్టేందుకు ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో 252 కు వ్యతిరేకంగా జర్నలిస్టులందరినీ ఐక్యం చేసి పోరాటం కొనసాగిస్తామన్నారు. అదే సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందేలా చూస్తామన్నారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.





# మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళలకు రంగోలి పోటీలు



మన మహిళా మోర్చా లక్ష్యం ప్రతి మహిళా ఎదగాలి.. ఒక శక్తిగా నిలబడి దేశాభివృద్ధిలో భాగం కావాలి...

రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి.. దేశాభివృద్ధికి మహిళలు మూల స్థంభాలు...

రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి.. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

వారికి అండగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం మన ప్రధాని మోదీ ఎన్నో పథకాలు తీసుకొచ్చారు

వాజ్ పేయి ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తూ వికసిత్ భారత్ లో ప్రతి మహిళా భాగం కావాలి

నా శేరిలింగంపల్లి సోదరీమణులకు ఆడపడుచులకు, ఎల్లప్పుడూ అండగా ఉంటా...

బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, నవతరం: వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా హాఫీజ్ పేట్ డివిజన్, హుడా కాలనీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన రంగోలి పోటీలలో పాల్గొని గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రత్న, మన మాజీ ప్రధాని, అద్భుత కవి, అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఈరోజు మన శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రంగోలి పోటీలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని,ఈ పోటీలలో గెలుపొందిన, పాల్గొన్న ప్రతి మహిళకు అలాగే మహిళా మోర్చా నాయకురాళ్ళకు. కార్యకర్తలకు అభినందనలు తెలిపారు, ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. అటల్ బీహారీ వాజ్ పేయి ఎప్పుడూ దేశాభివృద్ధికి మహిళలు మూల స్థంభాలు అని అనేవారని, అప్పట్లో మహిళలకు ఇంటికి పరిమితమయ్యే వారని, ఇప్పుడు మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా రాజకీయాలు, విద్య, వ్యాపారం, వ్యవసాయం, సైన్స్, అంతరిక్షం ఇలా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. మన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనీ బీజేపీ ప్రభుత్వం మహిళల కోసం బేటీ బచావో బేటీ పడావో, ఉజ్వల యోజన, ముద్రా లోన్లు, ముస్లిం మహిళలకు ట్రిపుల్ తలాక్, 33 పెర్సెంట్ మహిళా రిజర్వేషన్ బిల్లు ఇలా ఎన్నో అద్భుతమైన నిర్ణయాలు తీసుకున్నారని, ఇవి కేవలం పథకాలు మాత్రమే కాదనీ, మహిళల ఆత్మవిశ్వాసానికి ఇచ్చిన గౌరవమన్నారు. మన బీజేపీ మహిళా మోర్చా లక్ష్యం, ప్రతి మహిళ ఎదగాలి, ఒక శక్తి గా నిలబడాలి, దేశాభివృద్ధిలో



భాగం కావాడేమనని, మన నియోజకవర్గం లోనీ నా సోదరీమణులు, ఆడపడుచులకు, ఎప్పుడూ అండగా ఉంటామని, మీకు ఎలాంటి సహాయం కావాలన్న మీకు అందుబాటులో ఉంటామన్నారు. మనం అందరం వాజ్ పేయి ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తూ, మహిళా శక్తితో వికసిత భారత్ వైపు అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు,మహిళా మోర్చా సీనియర్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









# నిష్పక్ష పాతంగా ప్రచురించే వార్తలకు గుర్తింపు

### ఎస్సీఆర్డబ్ల్యూఏ సేవలు ప్రశంసనీయం

### అసోసియేషన్ డైరీ- 2026 ఆవిష్కరించిన ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు

### ఎస్సీఆర్డబ్ల్యూఏ ఆరిలోవ యూనిట్ సభ్యులకు డైరీలు ,స్వీట్లు పంపిణీ




(విశాఖపట్నం, డిసెంబర్ 28): వాస్తవాలు ప్రతిబింబించేలా ప్రచురించే వార్తలు వలన సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందని ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లే శ్వరరావు అన్నారు. ఆదివారం ఆరిలోవ ప్రెస్ క్లబ్ లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముద్రించిన డైరీ–2026 ని ఆవిష్కరించి ఆరిలోవ లో వర్కింగ్ జర్నలిస్టులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నాలుగవ స్తంభంగా గుర్తింపు తెచ్చుకున్న పత్రి కలు సమాజ హితానికి దోహదపడేలా వార్తలు ప్రచురించాలని కోరారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ విశాఖలో జర్నలిస్టులు కేవలం తమ వృత్తికే అంకితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటున్నారని అన్నారు. విలేకరుల ఆరోగ్య సంక్షేమానికి ప్రత్యేకమైన కార్యక్రమాలను తమ అసోసియేషన్ చేపట్టనున్నట్లు ఈ సమావేశంలో ప్రకటించారు.త్వరలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు, ట్రెక్కింగ్ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.. ఆరిలోవ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పి రామ రాజు మాట్లాడుతూ నూతనముగా ఏర్పాటు అయిన ఆరిలోవ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమాజంలో గుర్తింపు తెచ్చుకునే విధంగా సేవలు అందించాలని లక్ష్యంతో ఏర్పాటు అయ్యిందన్నారు.సీనియర్ జర్నలిస్ట్ కోటేశ్వరరావు మాట్లా డుతూ జర్నలిస్టులు వార్తలు రాయడంలో మెలకువలు నేర్చు కొని మంచి వార్తా కథనాలను ప్రచురించాలని సూచించారు విశాలమైన ఆరిలోవ ప్రెస్ క్లబ్ భవంతి లో వినోదానికి, క్రీడలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తే ఎంతో గుర్తింపు లభిస్తుందని సూచించారు. అనంతరం ముఖ్యఅతిథి ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ మల్లేశ్వరరావును స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను ఆరిలోవ ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఆర్. ఏ పాత్రో, గౌరవ సలహాదారులు కె. కృష్ణ పాత్రో, ఆరిలోవ ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ కోట రాంబాబు,ట్రెజరర్ పి. శ్యాంసుందర్, ఉపాధ్యక్షులు కంచుమూర్తి శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక జర్నలిస్టుస్ మిత్రులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ " తలగాపు " కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ బల్ల గిరిబాబు

నవతరం: పలాస: సీనియర్ జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగా పలాస – కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం చైర్ పర్సన్ ఛాంబర్ లో జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. స్వీట్స్ తినిపించారు. ఈసందర్భంగా చైర్మన్ బల్లగిరి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల నుంచి జర్నలిజం రంగంలో రాణిస్తూ, అనేక సామాజిక విశ్లేషణలతో కూడిన కథనాలు వివిధ పత్రికల ద్వారా పార్టీలకు అందించడమే కాకుండా, ఉన్నత విలువలు కలిగి ఉండడమే కాక, సామాజిక స్పృహతో అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరిచే జర్నలిస్టుగా సేవలందిస్తూ.. పలాస నియోజకవర్గ అభివృద్ధికి తగు సూచనలు సలహాలు ఇస్తూ.. అందరివాడిగా అభిమానం చూరగొనడం విశేషం అన్నారు. జర్నలిస్టుగా, సామాజిక వేత్తగా అందరి మన్ననలు పొందిన తలగాపు వెంకటరమణ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని బల్ల గిరిబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలాస ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవ విశ్వేశ్వరరావు ( నాని) ప్రముఖ విద్యావేత్త దానేటి కామేశ్వరరావు, డబ్బిరు నాగు, బడగల మధు, వల్లభ వైకుంఠ రావు, జర్నలిస్టు కె. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

### గ్రేటర్ పరిధిలోని మండలల్లో అక్రిడిటేషన్ల సంఖ్య పెంచాలి

### ఐ అండ్ పి ఆర్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసిన టి యు డబ్ల్యూ (ఐ జె యు) బృందం

హైదరాబాద్, నవతరం: గ్రేటర్ హైదరాబాద్ పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జీవోలో సవరింపులు చేపట్టాలని కోరుతూ టి యు డబ్ల్యూ జే (ఐజయు) బృందం సమాచార శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయం లోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్, మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం పాషా, మేడ్చల్ కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణలు సమస్యను ఆమెకు వివరించారు. గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాలలో ప్రధాన పత్రికలలో నలుగురు నుంచి ఐదుగురు జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు తెలిపారు. నూతన జీవో 252 ద్వారా ఒక పత్రికకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన ముగ్గురు నలుగురికి అక్రిడిటేషన్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రూరల్ మండలాలతో కాకుండా అర్బన్ మండలాలను ప్రత్యేకంగా చూడాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆవేదనలు దృష్టిలో ఉంచుకొని జీవోలో సవరణలు చేసి న్యాయం చేయాలని కోరారు.



**సానుకూలంగా స్పందించిన కమిషనర్**

గ్రేటర్ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్య పై పౌర సంబంధాలు అండ్ సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక సానుకూలంగా స్పందించారు. అర్బన్ మండలాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వడం న్యాయ బద్ధమైనదని తెలిపారు. త్వరలోనే మంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీని ఇచ్చారు.

# కిరాతక హంతకుడికి మరణశిక్ష

### 14 ఏళ్ల తర్వాత 'భరత్ నగర్ హత్య కేసు'లో తీర్పు

బాలానగర్ క్రైం, నవతరం: సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్ నగర్‌లో 2011లో జరిగిన సంచలనాత్మక హత్య కేసులో నిందితుడికి కోర్టు మరణశిక్ష విధించింది. దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం.. కత్తితో అత్యంత కిరాతకంగా మహిళను పొడిచి చంపిన కేసులో ఈ చారిత్రక తీర్పు వెలువడింది. సనత్ నగర్ భరత్ నగర్‌లో జరిగిన ఈ దారుణ హత్య కేసులో నిందితుడైన కరణ్ సింగ్ అలియాస్ కమ్మ సింగ్‌ను దోషిగా తేలుస్తూ, 3వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జ్ మండా వెంకటేశ్వరరావు సోమవారం తుది తీర్పునిచ్చారు. నిందితుడికి మరణశిక్ష విధిస్తూ కోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది.

**కేసు వివరాలు:**

ఈ ఘటనలో నిందితుడు కరణ్ సింగ్ ఒక మహిళను హత్య చేసినట్లు విచారణలో తేలింది. అయితే, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరణ్ సింగ్ తమ సమీప బంధువైన అతని సవతి తల్లి కూతురైన మాయ కౌర్ తో వివాహేతర సంబంధం ఏర్పడింది, వారిద్దరి అక్రమ సంబంధం హత్యకు దారి తీసిందన్నారు. అప్పటి సనత్ నగర్ పీసీ కప్పరి రాము ఫిర్యాదు మేరకు అప్పటి సనత్ నగర్ ఇన్స్పెక్టర్ జి. బస్వా రెడ్డి హత్య కేసు నమోదు చేయగా, ఇన్స్పెక్టర్ సాయిని శ్రీనివాస్ రావు దర్యాప్తు నిర్వహించి నిందితుడిపై పటిష్టమైన ఆధారాలతో చార్జిషీటు దాఖలు చేశారు. పద్నాలుగు ఏళ్ల క్రితం జరిగిన ఈ కేసులో



నిందితుడికి మరణశిక్ష పడటంతో బాధితురాలి కుటుంబానికి ఎట్టకేలకు న్యాయం దక్కినట్లైంది.

**సీపీ అభినందనలు: "పోలీసుల పట్టుదలకు నిదర్శనం"**

కోర్టు తీర్పుపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి స్పందించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారుల బృందాన్ని, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను సీపీ అభినందించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ పి. నరేష్ రెడ్డి, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ రావు, అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులు బస్వారెడ్డి, సాయిని శ్రీనివాస్, సిడిఓ ఎన్. శేఖర్, విచారణ అధికారులను సీపీ మొహంతి ప్రత్యేకంగా అభినందించారు. "కేసు విచారణ, దర్యాప్తులో పోలీసులు చూపిన అంకితభావం, పట్టుదలకు ఈ విజయం నిదర్శనం. ప్రజలకు న్యాయం అందించడంలో పోలీసు వ్యవస్థ నిబద్ధతను ఇది చాటిచెబుతోంది" అని సీపీ పేర్కొన్నారు.

# దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

### ఎస్సీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తాం

### తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకుడు గొల్ల జాన్

కుత్బుల్లాపూర్, నవతరం: తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 30 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకుడు గొల్ల జాన్ ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. 8 రిజర్వ్డ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకీ ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని, ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని. రాబోయే జిహెచ్ఎంసి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు.





### నూతన సంవత్సరం పేరిట నకిలీ మెసేజ్‌లు..

# సైబర్ క్రైమ్ పోలీసుల హెచ్చరిక

**నకిలీ ఎస్సెమ్మెస్, వాట్సాప్, సోషల్ మీడియా ఖాతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన**

**గిఫ్టులు, క్రెడిట్ కార్డు ఆఫర్లు, రాయితీలు అంటూ నకిలీ లింకులు ప్రచారమవుతున్నట్లు వెల్లడి**

**నకిలి లింకులను క్లిక్ చేసి మోసానికి గురికావొద్దని సూచన**

నూతన సంవత్సరం సందర్భంగా వచ్చే నకిలీ ఎస్సెమ్మెస్‌లు, వాట్సాప్ సందేశాలు, సోషల్ మీడియా ఖాతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. కొత్త సంవత్సరం వేళ గిఫ్టులు, క్రెడిట్ కార్డు ఆఫర్లు, వివిధ రాయితీలు అంటూ నకిలీ లింకులు విస్తృతంగా ప్రచారమవుతున్నాయని వారు తెలిపారు. ఇలాంటి నకిలీ లింకులను క్లిక్ చేసి మోసానికి గురికావొద్దని సూచిస్తున్నారు. అనాలోచితంగా వాటిపై క్లిక్ చేస్తే మొబైల్ ఫోన్‌లలో హానికరమైన యాప్‌లు ఇన్‌స్టాల్ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. దీనివల్ల బ్యాంకు వివరాలు, ఓటీపీలు చోరీకి గురవుతాయని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులపై ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని, ఒకవేళ ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు.

# గంటల్లోనే తప్పిపోయిన మహిళను గుర్తించిన పోలీసులు




హైదరాబాద్, నవతరం: సైబరాబాద్ పోలీసుల రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అవుట్‌పోస్ట్ శనివారం తప్పిపోయిన మహిళా ప్రయాణీకురాలిని ఫిర్యాదు అందిన కొన్ని గంటల్లోనే త్వరగా కనిపెట్టింది, అంతర్జాతీయ విమానాశ్రయంలో సత్వర, ప్రజలపై దృష్టి సారించిన పోలీసింగ్‌కు దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీసుల ప్రకారం, వృత్తిరీత్యా వంటమనిషి మరియు హైదరాబాద్‌లోని బోరబండ నివాసి అయిన నిమేష్ సర్కి అనే ఫిర్యాదుదారుడు తన భార్య అంజు ఛెత్రి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని సిలిగురిలోని బాగ్డోగ్రా విమానాశ్రయం నుండి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణించారని నివేదించాడు. షెడ్యూల్ చేసిన తర్వాత కూడా ఆమెను సంప్రదించలేకపోవడంతో మరియు ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయబడి ఉండటంతో, ఫిర్యాదుదారుడు విమానాశ్రయంలో విచారణ చేసి, ఆమె ఆచూకీని కనుగొనలేకపోయి, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్‌లో తప్పిపోయిన వ్యక్తి పిటిషన్ దాఖలు చేశాడు. ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించి, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రాయం అవుట్‌పోస్ట్ సిబ్బంది వెంటనే ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, తప్పిపోయిన మహిళను కనుగొనడానికి కఠినమైన ప్రయత్నాలు చేశారు. ప్రయాణీకుల కదలికలను విశ్లేషించారు. సంబంధిత లాజిస్టికల్, సాంకేతిక ఇన్‌పుట్‌లను సేకరించారు. దర్యాప్తు సమయంలో, ఆ మహిళ వచ్చిన తర్వాత బుక్ చేసుకున్న క్యాబ్‌ను బృందం గుర్తించింది. క్యాబ్ డ్రైవర్‌ను సంప్రదించి, డ్రాప్ లొకేషన్ ఆధారంగా, పోలీసు బృందం ఆ ప్రాంతానికి వెళ్లి కీలకమైన ఆధారాలను సేకరించింది. ఈ ఆధారాల ఆధారంగా, కేసు నమోదు అయిన కొన్ని గంటల్లోనే పోలీసు బృందం తప్పిపోయిన మహిళను విజయవంతంగా గుర్తించి, ఆమెకు భద్రత కల్పించి, ఆమె కుటుంబానికి ఉపశమనం కలిగించింది. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ విమానాశ్రయ పోలీసు బృందం యొక్క వేగవంతమైన ప్రతిస్పందన మరియు అంకితభావ ప్రయత్నాలకు ఫిర్యాదుదారుడు కృతజ్ఞతలు, ప్రశంసలు వ్యక్తం చేశాడు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ పోలీసుల ప్రతిస్పందన మరియు ప్రజా ఆధారిత విధానాన్ని ప్రతిబింబిస్తూ, ఇన్‌స్పెక్టర్ కనకయ్య సంపతి మరియు సిబ్బంది వారి సమర్థవంతమైన, వృత్తిపరమైన మరియు సకాలంలో జోక్యం చేసుకున్నందుకు శంషాబాద్ డీసీపీ రాజేష్ ప్రశంసించారు.





## హెల్త్ సెంటర్‌లను సందర్శించిన జిల్లా వైద్యాధికారులు

గుమ్మడిదల, నవతరం: పోషకాహార లోపంతో ఉన్న 5 సంవత్సరాల లోపు చిన్నారులకు అందే సేవలపై పర్యవేక్షించడానికి డా. విజయ నిర్మల జాయింట్ డైరెక్టర్ చైల్డ్ హెల్త్ ఇమ్యూనిసషన్ అధికారి సోమవారం నాడు ప్రైమరీ హెల్త్ సెంటర్ గుమ్మడిదల, దోమడుగు గ్రామంలో ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలు పోషకాహారం లోపంతో బాధపడుతున్న పిల్లల గృహాలు సందర్శించారు. యూనిసెఫ్ ప్రతినిధి సౌజన్య, జిల్లా ఇమ్యూనిసషన్ ఆఫీసర్ డా. శశాంక్, డిప్యూటీ డీఎంహెచ్వో డా. సునంద, డా. మధుకర్, జయరాం నాయక్ సీడీపీఓ సందర్శించారు. గ్రామంలో పోషకాహార లోపముతో ఉన్న పిల్లకు అందుతున్న ఆరోగ్య సేవలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. వీరితో పాటు శ్రీనివాస్ ఎంపీహెచ్ఈవో, కవిత ఐసీడీఎస్ సూపెర్వైసోర్, భాగ్య ఎంఎల్హెచ్పి, శ్రీలక్ష్మి ఎంపీహెచ్ఎస్, ఏఎన్ఎం శశికళ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### ::: సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

హైదరాబాద్, నవతరం: ఎచ్.ఎమ్.టి ఖాళీ స్థలంలో బస్సు డిపో మరియు ప్రభుత్వం స్పెషలిటీ ఆసుపత్రి ఏర్పాటు చెయ్యాలని కోరుతూ నేడు జగత్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షలో సిపిఐ రాష్ట్ర సభ్యులు ఏసురత్నం, ఇమామ్ లకు దండలు వేసి దీక్షను ప్రారం భించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్.ఎమ్.టి ఖాళీ స్థలంలో బస్సు డిపో ఆసుపత్రి నిర్మాణం చేస్తామని అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి కాంగ్రెస్ ఇక్కడి ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఓట్లు వెయ్యించుకొని గెలిచి ఇప్పుడు వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదని వాటిని సాదించుకోవడం కోసం సిపిఐ గా అనేక సార్లు ధర్నాలు, దీక్షలు, మంత్రి ని కలవడం జరిగిందని ఆసుపత్రి కోసం 25 ఎకరాలు సాధించుకున్నామని, సాధించిన వాటిని కూడా పట్టించుకోక పోవడం దారుణమాని ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు సిపిఐ తో కలిసి పోరాటాలు చెయ్యాలని కోరారు. ఈ నిరాహార దీక్షలకు స్థానికులు తమ మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మం డలం కార్యదర్శి స్వామి, సహాయం కార్యదర్శులు హరినాథ్, రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి, యువజన సంఘం అధ్యక్షులు సంతోష్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారీ, సిపిఐ నాయకులు నగేష్ చారీ, బాబు, నారాయణ మేస్త్రి, నర్సీయ్య, మహముద్, తదితరులు పాల్గొన్నారు.



## మంచినీరు, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించండి

### ::: ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్

కుత్బుల్లాపూర్, నవతరం: నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం హెచ్ఏఎల్, ఇతర కాలనీలకు సంబంధించిన మంచినీటి పై, డ్రైనేజీల సమస్యలు ఉన్నాయి. వీటిని తక్షణమే క్లియర్ చేయమని హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ కి ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్టుగూడ ప్రెసిడెంట్ పి. గోపాల్ యాదవ్, సమ్మయ్య గణేష్, ఆదర్శ నగర్ ప్రెసిడెంట్ ఎస్ గోపాల్ యాదవ్, జహీరుద్దీన్, నాగేందర్, ఈశ్వర్ రెడ్డి, జయరాం, నరేందర్, వెంకటేష్, మాధవి, హరీష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే వివేక్



కుత్బుల్లాపూర్ / హైదరాబాద్, నవతరం: తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా సోమవారం శాసనసభకు హాజరైన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆత్మీయంగా స్వాగతం పలికారు.

# కళింగుల చూపు బల్ల గిరిబాబు వైపా?

## మిస్టర్ క్లీన్ ఇమేజ్ ఉన్న ‘ బల్లగిరి బాబు’ నాయకత్వంపై నమ్మకం చూపిస్తున్న కళింగులు

## ఎచ్చెర్ల ‘ కళింగ ఆత్మీయ కలయిక’ లో పలువురు ప్రముఖులు బల్ల గిరిబాబు సేవలపై ప్రశంసలు

## భవిష్యత్తు రాజకీయాలలో ‘ బల్ల గిరిబాబు ‘ నాయకత్వానికి అండగా నిలుస్తామంటున్న ‘ కళింగులు...

## వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలంటున్న సామాజిక వర్గ పెద్దలు

## ఆచితూచి అడుగులు వేస్తామంటున్న ‘ బల్ల గిరిబాబు ‘.. పలాసలో వేడెక్కుతున్న రాజకీయాలు !










నవతరం: పలాస: సుమారు ఒక దశాబ్దానికి పైగా రాజకీయ శూన్యత అనుభవించిన కళింగ సామాజిక వర్గానికి అనూహ్యంగా ఎచ్చెర్ల లో జరిగిన కళింగ వన సమారాధన పేరిట ఆత్మీయ కలయిక సదస్సుకు దాదాపు 60 వేలకు పైగా కళింగులు హాజరు కావడంతో కొత్త ఉత్సాహం కనిపించిందని చెప్పాలి. ఒకప్పుడు శ్రీకాకుళం జిల్లా రాజకీయాలను శాసించిన కళింగులు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వారికి తగ్గ రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేకపోవడం పట్ల వారంతా అసంతృప్తితో ఉన్నారు. సుదీర్ఘకాలం శ్రీకాకుళం పార్లమెంటరీ స్థానం నుంచి బొడ్డేపల్లి రాజగోపాల్ రావు ప్రాతినిధ్యం వహించగా , డాక్టర్ కె. విశ్వనాథం, హనుమంతు అప్పయ్య దొర లతోపాటు కేంద్ర మంత్రిగా డాక్టర్ కిల్లి కృపారాణి సేవలు అందించారు. ఎమ్మెల్యేలుగా అనేకమంది కళింగ సామాజిక వర్గానికి చెందినవారు ప్రాతినిధ్యం వహించారు. గత మెంతో ప్రాబల్యం కలిగిన కళింగ సామాజిక వర్గం నేడు అనైక్యత వల్ల రాజ్యాధికారానికి దూరం కావడమే కాక రోజురోజుకు రాజకీయ ప్రాబల్యం తగ్గిపోవడంతో వాళ్లంతా ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఎచ్చెర్ల లో జరిగిన కళింగ వన సమారాధన కార్యక్రమం అంచనాలు కంటే మించి రావడంతో మళ్లీ కళింగ సామాజిక వర్గ పెద్దలు రాజ్యాధికారం లో భాగస్వామ్యం అయ్యేందుకు కార్యాచరణ పై కసరత్తుకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా ఆముదాలవలస, టెక్కలి, పలాస నియోజకవర్గా లతోపాటు ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కూడా కళింగ సామాజిక వర్గం రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావడానికి తగ్గ బలం పెంచుకునే విధంగా రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. పలాస నియోజకవర్గ విషయానికి వస్తే స్థానిక పలాస– కాశిబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబును భవిష్యత్తులో వచ్చే ఎన్నికలలో అభ్యర్థిగా బలపరిచి.. మద్దతు ఇచ్చేందుకు కళింగ సామాజిక వర్గ పెద్దలు ఆలోచన చేస్తున్నట్లు బోగట్ట. విద్యార్థి దశ నుంచే సుదీర్ఘకాలం రాజకీయాలలో కొనసాగుతున్న బల్ల గిరిబాబు ఒక నిబద్ధత కలిగిన నాయకుడుగా, ప్రజా ప్రతినిధిగా గుర్తింపు పద్దారు. స్థానిక పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ గా ప్రాతినిధ్యం వహిస్తూ.. మిస్టర్ క్లీన్ ఇమేజ్ పొందడమే కాక, అత్యంత నిజాయితీపరుడుగా, రాజకీయాల్లో అందర్నీ సమన్వయం చేసుకునే శక్తి, సామర్థ్యాలతో పాటు ఆర్థిక అంగ బలాలు కలిగి ఉండడమే కాక, కళింగ సామాజిక వర్గానికి నమ్మకమైన నాయకత్వం తో, ఎటువంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నా గాని ముందుకు దూసుకుపోయే తత్వం కలిగిన వ్యక్తిత్వం ఆయన సొంతం. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తోపాటు కె. రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి తదితర ముఖ్య మంత్రులు తో రాజకీయ సంబంధాలు కలిగిన బల్ల గిరిబాబుకు జిల్లా నేతల అండదండలు కూడా ఉన్నాయి. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర, డాక్టర్ వైయస్ జగన్ పాదయాత్రలలో కూడా క్రియాశీలకంగా వ్యవహరిస్తూ... పార్టీ అధిష్టానం పెద్దల వద్ద తన శక్తి సామర్థ్యాలు నిరూపించుకున్నారు. పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమం అప్పగించిన గాని, ఆ కార్యక్రమం విజయవంతం చేయడంలో బల్ల గిరిబాబు ముందు వరసలో ఉండేవారు. పార్టీ కార్యకర్తలకు అధిష్టానానికి మధ్య సమన్వయం చేసుకునే సమర్థత కలిగిన నాయకుడు గా ఆయన గుర్తింపు పొందారు. రాజకీయ ప్రత్యర్థుల సైతం బల్ల గిరిబాబు అంటే ప్రత్యేక గౌరవం తోపాటు నిజాయితీపరుడు, రాజకీయ విలువలకు కట్టుబడిన నాయకుడుగా ఉన్న వ్యక్తిత్వం ఆయన సొంతం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగుతున్నప్పటికీ, ప్రతిపక్షమైన వైసీపీ నుంచి మున్సిపల్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న బల్ల గిరిబాబు అంటే అధికార పార్టీ వాళ్లు సైతం ఆయన పరిపాలనలో ఎటువంటి పెత్తనం చేయకుండా, జోక్యం చేసుకోకుండా తెగిన స్వేచ్ఛనిచ్చిన పరిస్థితి ఇక్కడ మున్సిపాలిటీలో మాత్రమే కొనసాగుతోంది. ఆయన రాజకీయ జీవితం తెల్ల కాగితం అని అందరూ అంటుంటారు. అటువంటి వ్యక్తికి భవిష్యత్తులో పలాస నియోజకవర్గం నుంచి గాని జిల్లా పార్లమెంటరీ వస్తాను నుంచి గాని అభ్యర్థిగా బరిలోకి దించితే బాగుంటుందని అభిప్రాయం కళింగ సామాజిక వర్గ పెద్దలు వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. నిన్న జరిగిన ఎచ్చెర్ల ఆత్మీయ కలయికలో రాజకీయాలకు అతీతంగా కళింగ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కూన రవికుమార్, రాష్ట్ర మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయ సాయిరాజ్, జనసేన పార్టీ జిల్లా నేత డాక్టర్ దానేటి శ్రీధర్, టిడిపి నేత చౌదరి బాబ్జి, వైఎస్ఆర్సిపి నేత కిల్లి సత్యనారాయణ వంటి నేతలతో బల్ల గిరిబాబు ఇష్టా గోష్టి గా మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా మళ్లీ కళింగ సామాజిక వర్గానికి గత వైభవం తీసుకురావాలంటే రాజకీయ విలువలతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటూ.. నిత్యం ప్రజలతో మమేకమైన నాయకత్వం కలిగిన బల్ల గిరిబాబు లాంటి నాయకత్వానికి మద్దతు పలికి, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్తులో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అండదండలతో పాటు సంపూర్ణ సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కళింగ సామాజిక వర్గ పెద్దలు సూత్రప్రాయంగా అంగీకరించి నట్లు తెలుస్తుంది. ప్రస్తుత శీతాకాలంలో ఒక్కసారి జిల్లా రాజకీయాలతో పాటు పలాస నియోజకవర్గ రాజకీయాలు వేడెక్కినట్లు అయింది.

# 1000 గజాల పార్కును కాపాడిన హైడ్రా

## రూ.13 కోట్ల విలువైన స్థలంచుట్టూ ఫెన్సింగ్





హైదరాబాద్, నవతరం: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మదీనాగూడ విలేజ్‌లో 1000 గజాల పార్కును హైడ్రా సోమవారం కాపాడింది. దీని విలువ రూ. 13 కోట్ల వరకూ ఉంటుంది. సర్వే నంబరు 23లో ఉషోదయ ఎన్‌క్లేవ్ పేరిట హుడా అనుమతి పొందిన లే ఔట్ ఉంది. ఇందులో 1000 గజాల స్థలాన్ని పార్కుకు కేటాయించారు. జీహెచ్ ఎంసీకి ఈ మేరకు గిఫ్ట్ డీడ్ కూడా చేశారు. ఇలా ప్రజల వినియోగంలో ఉండాల్సిన పార్కు స్థలాన్ని స్థానికంగా ఉన్న ఓ పెద్దాయన కబ్జా చేసి చుట్టూ ప్రీకాస్ట్ వాల్ నిర్మించి తన ఆధీనంలో ఉంచుకున్నారు. ఇక అక్కడి నుంచి ఉషోదయ ఎన్‌క్లేవ్ నివాసితుల పోరాటం సాగుతోంది. పార్కుకోసం కేటాయించినట్టు స్పష్టమైన వివరాలున్నా.. ఆ మేరకు పార్కును కాపాడడంలో స్థానిక యంత్రాంగం విఫలమైంది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా.. పార్కు స్థలంగానే నిర్ధారించుకుని సోమవారం ప్రహరీని కూల్చేసి.. చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ప్రజావసరాలకు పార్కుగా కేటాయించిన స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను కూడా ఏర్పాటు చేసింది.

# ప్రియుడు మాట్లాడడంలేదని ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం

## అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో ఘటన

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని తన నివాసంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె తన ఆత్మహత్యకు గల కారణాలను సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఆమె ఒక యువకుడిని ప్రేమిస్తున్నానని, అతడు లేకుండా జీవించలేనని, అయితే తాను మరొక యువకుడిని ప్రేమిస్తున్నానని భావించి, మొదట ప్రేమించిన వ్యక్తి తనతో మాట్లాడటం లేదని, తన తల్లిదండ్రులకు చెడ్డ పేరు రాకూడదనే ఉద్దేశంతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు లేఖలో రాసింది. ఇదిలా ఉంటే, పుస్తకాలు కొనుగోలు చేయడానికి వెళ్ళిన సమయంలో తమ కుమార్తె ఒక యువకుడితో గొడవ పడటం చూశామని, ఆ సంఘటన తర్వాత ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు తెలిపారు. ఈ మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. బాలిక మృతితో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. సహచర విద్యార్థినులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



# చెస్ విజేతలకు అభినందనలు

హైదరాబాద్, నవతరం: 2025 ఫిడే ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ లో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి దేశానికి పతకాలు సాధించిన తెలుగు క్రీడాతేజాలు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసిలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వార్సా (పోలాండ్) వేదికగా జరిగిన 2025 ఫిడే ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో కోనేరు హంపి కాంస్య పతకాన్ని సాధించగా, తెలంగాణ యువకెరటం అర్జున్ ఎరిగైసి ఓపెన్ విభాగంలో కాంస్య పతకం గెలుచుకున్నారు. నైపుణ్యం, పట్టుదలతో హంపి, అర్జున్‌లు సాధించిన విజయం అంతర్జాతీయ చెస్‌లో భారత ప్రతిష్టను మరింత పెంచిందని, దేశవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులకు ఈ విజయం ప్రేరణగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు. ఇద్దరు ఛాంపియన్లు భవిష్యత్తులో మరిన్ని విజయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తులు
## రబీ పంటకు సాగు జలాల అందించలేము
## ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు



మెదక్, నవతరం: సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తుల కారణంగా రబీ 2025%–%26 సీజన్‌లో ఘనపూర్ ఆనకట్టు (వనదుర్గ ప్రాజెక్టు) ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయలేమని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. వనదుర్గ ప్రాజెక్టు పరిధిలోని కుల్చారం, మెదక్, హవేలీ ఘనపూర్, పాపన్నపేట మండలాల ఆయకట్టు రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తులు కొనసాగుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రైతులు మరింత సమాచారం కోసం ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**ఇరిగేషన్ ఈఈ: 7093604017**

**జిల్లా వ్యవసాయ అధికారి: 8977750785**



## రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇయ్యాలి

### ::: బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

సంగారెడ్డి, నవతరం: పటాన్ చెరువు నియోజకవర్గం కొల్లూర్ లోని “రెడీమిక్స్ లారీ డ్రైవర్ హరి రామ్ రెడ్డి మిక్స్ లారీ ఓనర్ శంకర్, డ్రైవర్ హరి రామ్ డ్రైవర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. ఏమి కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ నీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. రెడీమిక్స్ డ్రైవర్ హరి రామ్ కి గత రావాల్సిన జులై, ఆగస్టు, రెండు నెలల వేతనం మొత్తం యాభై వేల రూపాయలు, వేతనం డ్రైవర్ రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ ని ఇబ్బంది. పెడుతూ పంపించేవాడు, రెడీమిక్స్ లారీ డ్రైవర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, రెడీమిక్స్ కంపెనీ ఓనర్ శేఖర్ వద్దకు వెళ్లి కార్మిక డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ కి మొత్తం, రెండు నెలలు వేతనం 50 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. డ్రైవర్ హరి రామ్ మాట్లాడుతూ మాకు మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరఫున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## క్రైమ్ రిపోర్టర్స్ సహకారం మరువలేనిది

నవతరం, విశాఖపట్నం : శాంతిభద్రతల పర్యవేక్షణ, నేరాలు నియంత్రణలో భాగంగా క్రైమ్ రిపోర్టర్స్ సహకారం మరువలేనిదని విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. డీజీపీగా పదోన్నతి పొందిన ఆయన్ను సోమవారం విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు దాడి రవికుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎమ్మెస్సార్ ప్రసాద్, కార్యదర్శి సతీష్ లు అసోసియేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పోలీస్ కమిషనర్ కు వివరించారు. జర్నలిస్టులు ఎప్పుడూ సామాజిక స్పృహతో వార్తా కథనాలను ప్రచురించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో అసోసియేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి భానోజీరావు, కోశాధికారి పొట్నూరు వాసు, ఉపాధ్యక్షుడు బండి శివరాం, సంయుక్త కార్యదర్శి నల్ల రాము, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాసరావు, ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కన్నెగంటి విజయ్ మోహన్ తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా

# భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి తెప్పోత్సవం












## హంస వాహనంపై గోదావరిలో జలవిహారం
## ముక్కోటి మహోత్సవాల్లో అపురూప ఘట్టం





భద్రాచలం, డిసెంబర్ 29,నవతరం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో తరతరాలుగా వైభవంగా నిర్వహిస్తున్న వైకుంఠ ముక్కోటి ఏకాదశి అధ్యయన మహోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ స్వామివారి తెప్పోత్సవం భక్తుల హృదయాలను పరవశింపజేసింది. దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల క్షేత్రంలో పవిత్ర పావన గౌతమీ గోదావరి నదీ తీరంలో జరిగిన ఈ జలవిహార వేడుక ఆధ్యాత్మిక శోభను, సంప్రదాయ వైభవాన్ని ఉట్టిపడేలా చేసింది. ఉదయం నుంచే ఆలయంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ఉత్సవ మూర్తులకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణలు, భాజా%-%భజంత్రీల మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారామచంద్ర స్వామివారిని పల్లకీలో ఊరేగింపుగా గోదావరి నదీ తీరానికి తీసుకువచ్చారు. మార్గమధ్యంలో భక్తులు "శ్రీరామ జయరామ", "జగదభిరామ జానకిరామ" నామస్మరణలతో జయజయధ్వానాలు చేశారు. గోదావరి నదీ తీరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికను పుణ్య జలాలతో సంప్రోక్షణ చేసి, ఆలయ అర్చకులు గోదావరి నదికి చీర, పసుపు, కుంకుమలతో హారతి సమర్పించారు. అనంతరం విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన హంస వాహనంపై శ్రీ సీతారామచంద్ర స్వామివారు సీతాదేవి, లక్ష్మణ స్వామి సమేతంగా జలవిహారానికి బయలుదేరారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నాదం, భక్తుల నామస్మరణల నడుమ స్వామివారు గోదావరిలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అపురూప, కమనీయ దృశ్యాన్ని తిలకించిన భక్తజనం తన్మయత్వానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళ్ళు మెరిమెట్లు గొలిపే బాణాసంచా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గోదావరి జలాలపై ప్రతిబింబించిన రంగురంగుల వెలుగులు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. నదీ తీరంలోని కుటుంబ సమేతంగా కూర్చొని భక్తులు ఈ వేడుకను కనులారా తిలకించారు. అశేష భక్తజన సందోహంతో గోదావరి పరివాహక ప్రాంతం జనసంద్రంగా మారింది. గోదావరి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు మరింత వైభవాన్ని చేకూర్చాయి. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు వేడుక ప్రత్యేకతను చాటాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాయి. భద్రత, రవాణా నియంత్రణ, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్సవాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో ముగించారు. మంగళవారం జరగనున్న వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ అధికారులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని దర్శన క్యూలు, బ్యారికేడ్లు, తాగునీటి సౌకర్యాలు, వైద్య శిబిరాలు, పారిశుధ్య ఏర్పాట్లు, భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ, అధికారుల సూచనలకు సహకరించి వైకుంఠ ద్వార దర్శనం ద్వారా భద్రాద్రి రాముడిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ వేడుకలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీవో రాహుల్, ఏ ఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈవో ఈ ఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర తదితరులు పాల్గొన్నారు







# డిసెంబర్ 30న మెగా విక్టరీ మాస్ సాంగ్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ కలిసి నటిస్తున్న క్రేజీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు' పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న మ్యాసీవ్ అప్‌డేట్ ఇప్పుడు వచ్చేసింది. ఈ చిత్రంలోని థర్డ్ సింగిల్ 'మెగా విక్టరీ మాస్ సాంగ్' ను డిసెంబర్ 30న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీనికి సంబంధించిన ప్రోమోను నేడు రిలీజ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఎనర్జీతో నిండిన ఈ పోస్టర్‌లో మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ ఇద్దరూ స్టైలిష్ డాన్స్ పోజుల్లో అదరగొట్టారు. బ్యాక్‌గ్రౌండ్‌లో డ్యాన్సర్లతో కలిసి పూర్తి సెలబ్రేషన్ వైబ్స్‌ను క్రియేట్ చేశారు. డెనిమ్ లుక్, సన్‌గ్లాసెస్‌తో చిరంజీవి మెగా స్వాగ్ తో కనిపిస్తే, రెడ్ జాకెట్‌లో వెంకటేశ్ స్టన్నింగ్‌గా కనిపిస్తున్నారు. ఇద్దరి మాస్ అప్పీల్, స్వాగ్ పీక్స్‌లో ఉన్నాయి. ఈ సాంగ్ బిగ్గెస్ట్ సెలబ్రేషన్ ఆంథమ్ గా మ్యూజిక్ చార్ట్స్‌ను షేక్ చేయబోతుంది.



# 'వాంటెడ్ బాయ్ ఫ్రెండ్' ఫస్ట్ లుక్ లాంచ్

ఇంద్రా కంపెనీ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.4గా, కొర్రాల సుబ్బారెడ్డి కొత్త ప్రయత్నంగా తెరకెక్కుతున్న 'వాంటెడ్ బాయ్ ఫ్రెండ్ (వస్తే వదలం)' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ క్రిస్మస్ పండగ సందర్భంగా అంగరంగ వైభవంగా శ్రీనగర్ కాలనీలోని రాంబాబు స్టూడియోలో లాంచ్ అయ్యింది. ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ గారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రామ సత్యనారాయణ మాట్లాడుతూ.. "క్రిస్మస్ సందర్భంగా సుబ్బారెడ్డి డైరెక్టర్-నిర్మాతగా ఇంద్రా కంపెనీ బ్యానర్‌లో కొత్త సినిమా తీసేందుకు ముందుకు రావడం అభినందనీయం. కొత్త డైరెక్టర్లు, కొత్త ఆర్టిస్టులు ఇండస్ట్రీకి అత్యవసరం. ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. దర్శక-నిర్మాత కొర్రాల సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ.. "తెలుగు సినిమాల్లో యువతకు కనెక్ట్ అయ్యే కంటెంట్‌కి డిమాండ్ పెరుగుతోంది. ఈ చిత్రంలో స్త్రీ భావప్రపంచం, ప్రేమ, నమ్మకం, ద్రోహం, క్రైమ్ ఇవన్నీ సస్పెన్స్‌తో మిళితమై యూత్‌ఫుల్ రొమాంటిక్-క్రైమ్ ఎమోషనల్ డ్రామాగా సాగుతుంది. నా కథకు ప్రధాన బలం, అన్ని వయసుల ప్రేక్షకులు ఈ కథతో కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను" అన్నారు. ఇంద్రా కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ "కెమెరామెన్ సూర్య ముంబై లో పెద్ద డిఓపి. ఆయన అద్వర్యం లో అద్భుతమైన విజువల్స్ అందించ బోతున్నారు. సంగీత దర్శకులు విజయ్ బొల్లా %ు% అర్జున్ దేవ్ సంగీతం యువతను అలరించేలా భావోద్వేగాలను పెంచేలా సిద్ధమౌతున్నాయి. షూటింగ్ హైదరాబాద్ %ు% గోవా ప్రాంతాల్లో మార్చి నుండి రెగ్యులర్‌గా జరుగుతుంది. మరొక హీరోయిన్ కూడా తెలుగు చిత్రసీమకు పరిచయంచెయ్య బోతున్నాము అన్నారు.



# ఛాంపియన్ చాలా స్పెషల్ ఫిల్మ్

## ::: హీరో రోషన్

స్వప్న సినిమాస్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ఛాంపియన్'. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషించారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. పీపుల్స్ ఛాంపియన్ సక్సెస్ మీట్ లో హీరో రోషన్ మాట్లాడుతూ.. ఛాంపియన్ సినిమా నాకు చాలా స్పెషల్. ఈ ప్రాజెక్టుకి నేను ఎమోషనల్ అటాచ్ అయ్యాను. స్వప్న అక్క నాకు ఎంతగానో సపోర్ట్ చేసింది. కళ్యాణ్ చక్రవర్తి గారితో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఆయన ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఆయన మాకు ఒక ఇన్స్పిరేషన్ అన్నారు. హీరోయిన్ అనస్వర రాజన్ మాట్లాడుతూ.. సినిమాకి అద్భుతమైన విజయాన్ని ఇచ్చి మమ్మల్ని ఛాంపియన్స్ చేసిన ఆడియన్స్ కి థాంక్యూ. ఛాంపియన్ నా మొదటి తెలుగు సినిమా. థియేటర్స్ లో కూర్చుని ఆడియన్స్ రియాక్షన్ చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా అనిపించింది అన్నారు. డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం మాట్లాడుతూ.. ఛాంపియన్ సినిమా మీ ముందుకు రావడానికి కారణమైన మా నిర్మాతలు అందరికీ థాంక్స్. నాలుగేళ్ల క్రితం ఈ కథని స్వప్న గారికి చెప్పాను. అప్పుడే ఈ సినిమా చేస్తున్నామని సైన్ చేశారు. ఈ సినిమా విషయంలో 100 శాతం స్వేచ్ఛని ఇచ్చారు. సినిమాకి అన్ని వైపుల నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది అన్నారు.





# దేఖ్‌లేంగే సాలా అంటున్న పవర్‌స్టార్

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్- డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబోలో తెరకెక్కుతోన్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' .ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇందులో శ్రీలీల, రాశీ ఖన్నా ఫీమేల్ లీడ్స్‌లో నటిస్తున్నారు. సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ఇటీవల ఈ సినిమా నుంచి 'దేఖ్‌లేంగే సాలా' పాట ప్రోమోను రిలీజ్ చేశారు. ఫుల్ సాంగ్ ఈరోజు రిలీజ్ కానుంది. అందులో డైరెక్టర్ హరీశ్ శంకర్ తన ఫోన్‌లో పాటను ప్లే చేయగా హీరో పవన్ కల్యాణ్ హమ్ చేశారు. 'దేఖ్‌లేంగే ఫుల్ పాటను విన్న తర్వాత మన పవర్‌స్టార్ పాటను హమ్ చేయడం ప్రారంభించారు. ఫుల్ సాంగ్ మీకోసం రిలీజ్ చేస్తున్నాం' అని మేకర్స్ పోస్ట్ చేశారు. దీంతో ఫ్యాన్స్ క్రేజీ ఫీల్ అవుతున్నారు.



# లగ్జరీ మేకప్ స్టూడియో ప్రారంభం

హైదరాబాద్ బ్యూటీ మరియు గ్రూమింగ్ రంగంలో నేడు ప్రత్యేకమైన కొత్త అడ్రస్‌గా 'ది గుడ్ సైడ్' జూబ్లీహిల్స్‌లో ప్రారంభమైంది. ఫిల్మ్ ప్రొడ్యూసర్ హన్షితా రెడ్డి స్థాపించిన ఈ ప్రీమియమ్ లగ్జరీ మేకప్ స్టూడియో మరియు సలూన్‌ను సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్ హారిక కో-ఫౌండ్ చేశారు. లాంచ్ కార్యక్రమానికి ప్రముఖులు అల్లు స్నేహా రెడ్డి, నిర్మాత దిల్ రాజు తదితరులు హాజరై స్టూడియోను ఆవిష్కరించారు. ది గుడ్ సైడ్ ఫిలాసఫీ ప్రకారం, మేకప్ ద్వారా వ్యక్తిత్వంలోని సహజ లక్షణాలను మరింత అందంగా ఎలివేట్ చేయడం ముఖ్యమని హన్షితా చెబుతున్నారు. "ప్రతి ఒక్కరిలో ఒక గుడ్ సైడ్ ఉంటుంది. దాన్ని ఇంటెన్షన్, డీటైల్, ఆర్టిస్ట్రీతో హైలైట్ చేయడమే మా లక్ష్యం," అని ఆమె పేర్కొన్నారు. స్టూడియో ఇంటీరియర్స్ నేచర్-ఇన్‌స్పైర్డ్ థీమ్‌తో రూపొందించబడ్డాయి. ఎర్త్ టోన్స్, పచ్చటి ఎలిమెంట్స్, నీటి ప్రవాహాల్లాంటి ఫీచర్స్ క్లయింట్లకు ప్రశాంతంగా, ఎలిగెంట్‌గా అనిపించే అంబియెన్స్‌ను సృష్టిస్తున్నాయి. ఈ స్టూడియో ప్రత్యేకతగా మూడు ఇంటర్‌కనెక్టెడ్ బ్రైడల్ మరియు ఎక్స్‌ట్రా సూట్లు నిలుస్తున్నాయి. పెళ్లి కి సంబంధించిన వజవత్ం, ప్రత్యేక కార్యక్రమాలు లేదా ప్రైవేట్ ప్రిపరేషన్ సెషన్ల కోసం ఈ సూట్లు పూర్తి ప్రైవసీ మరియు కంఫర్ట్ అందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో అమరావతికి ఆహ్వానం

ఉత్కంఠభరితమైన కథ, కథనంతో ప్రేక్షకులకి సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అనుభూతినిచ్చే విధంగా రూపొందిన చిత్రం అమరావతికి ఆహ్వానం. ఈ సినిమా టైటిల్ కి ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆధరణ లభించింది. శివ కంఠంనేని,ధన్య బాలకృష్ణ, ఎస్తర్, సుప్రిత, హరీష్ ప్రధాన పాత్రలతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో సీనియర్ నటులు అశోక్ కుమార్, భద్రమ్, జెమిని సురేష్, నాగేంద్ర ప్రసాద్ కీలకపాత్రలు పోషించారు. డైరెక్టర్ జివికె ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ముప్పా వెంకయ్య చౌదరి గారి నిర్మాణ సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, మధ్య ప్రదేశ్ లోని పలు లొకేషన్స్‌లో షూటింగ్స్ జరుపుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శర వేగంగా జరుపుకుంటోంది. అతి త్వరలో భారీ ఎత్తున ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించి థియేటర్స్‌లో గ్రాండ్ రిలీజ్ చేయనున్నారు చిత్ర యూనిట్. హీరో శివ కంఠంనేని మాట్లాడుతూ - ఇప్పటికే అనౌన్స్ చేసిన మా టైటిల్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. దర్శకుడు జీవికే తన విజన్ తో ఈ సినిమాకు మంచి ఔట్‌పుట్ తీసుకువచ్చారు. అన్ని పాత్రలకి ప్రాధాన్యత ఉండేలా మంచి కథ తో ఈ చిత్రాన్ని రూపొందించారు అన్నారు. దర్శకుడు జివికె మాట్లాడుతూ మంచి ఆర్టిస్టులతో పాటు ఉత్కంఠభరితమైన కథ, కథనంతో ఈ సినిమా తెరకెక్కింది అన్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: వై. అనిల్ కుమార్, కె. శ్రీనివాస్‌రావు.






Owned and Published by Sirigiri Varadaraju, Printed at: Shesha Sai Enterprises, Plot No. 98/1, CIE, Phase 2, Gandhinagar, Hyderabad - 37, Telangana State, India, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com